# సృజన శీలత మార్క్సిజం ఆలోచన మేళవింపు

# శీలా వీర్రాజు సాహిత్యం




ప్రజాశక్తి కల్చరల్

సాహిత్యంలో సృజన శీలత , మార్క్సిజం ఆలోచన శీలా వీర్రాజు సాహిత్యం మేళవింపు అని తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షుడు ప్రముఖ రచయిత డాక్టర్ నాలేశ్వరం శంకరం అన్నారు. రవీంద్ర భారతి సమావేశ మందిరంలో కేంద్ర సాహిత్య అకాడమీ నిర్వహణలో నా దృష్టిలో ప్రసిద్ధ రచయిత శీలా వీర్రాజు జీవితం రచనలు పై డాక్టర్ శంకరం సోదాహరణంగా ప్రసంగించారు . వచన కదా ప్రక్రియను కుందుర్తి తరువాత అదే స్ఫూర్తి తో రచనలు చేసిన శీలా మంచి చిత్రకారుడు, రచయితల భావాలను తన కుంచెతో ప్రతిఫలింప గల నేర్పరి అన్నారు. మార్క్సిజం భావ జాలంతో ఎర్ర డబ్బా రైలు, కిటికీ కన్ను రాశారని వివ రించారు. అయన కవిత్వం లో వేసిన ముద్ర ప్రత్యేక మైనది అని శంకరం చెప్పారు. ప్రముఖ కవి డాక్టర్ నందిని సిధారెడ్డి, డాక్టర్ ఎన్ రఘు శీలా సుభద్రా దేవి శిఖా మణి , నీరజ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.